నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం | నవంబర్ 04. 2024 | www.navatelangana.com

గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆదివారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ లకు గత ప్రభుత్వం పట్టించుకోదని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు విడుదల చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి తావులేకుండా పనిచేస్తుందని పేర్కొన్నారు.మండలానికి పలు గ్రామాలకు ఇంకా బీటీ రోడ్డు లేదని ఆ గ్రామాలకు కూడా బీటీ రోడ్డు మంజూరు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నవాబుపేటకు మినీ స్టేడియం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని అది కూడా త్వరలో మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.యన్మంగండ్ల,లోకిరేవు గ్రామానికి సమీపంలో ఉన్న పెద్ద చెరువులను మినీ ట్యాంక్ బండ్ గా మార్చే విధంగా కృషి చేస్తానని చెప్పారు.మండల పరిధిలోని 18గ్రామాల పంచాయతీ నిధులు పక్కదారి పడుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని ఆ అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ మాడెమోని నర్సింహులు, పంచాయతీ రాజ్ శాఖ డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ కురుమూర్తి ,ఎంపీడీవో జయరాం నాయక్ ,ప్రత్యేక అధికారి రాజేశ్వర్ ,మధుసూదన్ రెడ్డి ,కృష్ణ గౌడ్ ,బంగ్లా రవి, హరలింగం ముదిరాజ్ భూపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి ,వెంకటేష్ గౌడ్ ,తులసి రాంనాయక్ ,కోట్ల రాజేష్ ,వెంకటేశ్వర రెడ్డి ,చిర్ప సత్యం నీలకంఠ హమీద్, మహేక్ మైనోద్దీన్, రవిగౌడ్, అశోక్, అచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

చావును నిరాకరించిన విప్లవ యోధుడు సాయిబాబా

- సాయిబాబా సమస్మరణ సభలో వక్తలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రొఫెసర్ సాయి బాబా ను ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టిన కూడా చావును నిరాకరించిన విప్లవ యోధుడని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ జీఎం సాయిబాబా సంస్మరణ సభ పట్టణంలోని ఎస్ఎంఎస్ ఫంక్షన్‌హాల్లో ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు, ప్రజాస్వామ్యవాదుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సభకు టీఎఫ్‌టి యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ఖలీల్, చైతన్య మహిళా సంఘం నాయకురాలు శ్రీదేవి అధ్యక్షత వహించారు. విరసం నాయకులు పాణి, టీపి జెఏసీ రాష్ట్ర కో కన్వీనర్ రవిచంద్ర, ప్రొఫెసర్ జి ఎన్ సాయి బాబా కూతురు మంజీరా ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసం గించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ సాయిబాబా గారు ప్రపంచ ప్రజాస్వామిక ఉద్యమాలకు స్ఫూర్తిదాయకంగా పనిచేశాడని కోని యాడారు.10 సంవత్సరాలు నేరం చేయకుండా శిక్ష అనుభవిం చాడన్నారు. 80శాతం అంగవైకల్యం ఉన్న సాయి బాబా గారిని శరీరకంగా, మానసికంగా ఫాసిస్ట్ ప్రభుత్వాలు చిత్రహింసలకు గురిచేశాయన్నారు. తీవ్ర చిత్రహింసలకు గురై జైలు నుంచి విడుదలయ్యాక ఆదివాసుల కొరకు పని చేస్తానని తెలుపడం ఆయన సాహసానికి నిదర్శనమన్నారు. తీవ్ర చిత్రహింసలకు గురి అయి కూడా వ్యక్తిగతంగా కుటుంబానికి, ఆరోగ్యానికి లెక్కలోకి తీసుకోకుండా ప్రజల పక్షం వహించడం ఆదర్శనీయమన్నారు. దక్షిణ భారతదేశ మంతట మార్వాడి వ్యాపారస్తులు హస్తగతం చేసుకున్నారన్నారు. ఇది లక్షలాది పేద,మధ్య తరగతి వ్యాపారస్తులను ఉపాధి లేకుండా చేసిందన్నారు. రైతుల ఆత్మహత్యల మాదిరిగానే చిన్న వ్యాపారస్తులు కూడా జీవనం లేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధి రహిత కాలుష్య పరిశ్రమలను ఏర్పాటు చేసి ఇదంతా అభివృద్ధిగా చూపే పనిని ప్రభుత్వాలు పకడ్బందీగా చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ రాఘవాచారి, కెసి వెంకటేశ్వర్లు, ప్రముఖ సామాజిక వేత్త హనీఫ్ అహమ్మద్, సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ,,సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కిల్లే గోపాల్, డీటీఎఫ్ నాయకులు శ్రీశైలం, ప్రముఖ విద్యావేత్తలు శ్రీ లక్ష్మణ్ గౌడ్, జగపతి రావు, కేఎన్‌పిఎస్ నాయకులు డి చంద్రశేఖర్, పెన్షనర్ల సంఘం నాయకులు రాందాస్, ప్రముఖ కవి జనజ్వాల, వల్లభాపురం జనార్ధన్, యాదగిరి, ఉపాధ్యాయ సంఘం నాయకురాలు హైమావతి, టీఎఫ్‌టీయూ నాయకులు పి.యాదగిరి జి గట్టన్న తదితరులు పాల్గొన్నారు

ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి కృషి



నవతెలంగాణ నవాబ్ పేట

మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామానికి సమీపంలో ఉన్న తూక్య తాండాలో ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణం కోసం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.ఆలయ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని తాండా వాసులకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ దైవ భక్తి ఉంటే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. అని ప్రతి రోజూ ఆంజనేయ స్వామిని దర్శించుకోవడం ద్వారా సుఖసంతోషాలు ప్రాప్తిస్తాయని అన్నారు.అనంతరం కొల్లూరు గ్రామ రైతు వేదిక వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యన్మంగండ్ల ఆధ్వర్యంలో వారి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రామచంద్రయ్య ,బంగ్లా రవి వాసు యాదవ్, మండల వ్యవసాయ అధికారి కృష్ణ ,కిషోర్ ,పీఏసీఎస్ సీఈఓ హన్మంతు ,ఏఈఓ తెలుగు లక్ష్మయ్య, హరలింగం ముదిరాజ్ భూపాల్ రెడ్డి ,నీల్య నాయక్ ,తులసి రాం నాయక్ , వెంకటేష్ గౌడ్ ,శంకర్ నాయక్, గోపాల్ నాయక్, ప్రకాష్ నాయక్, ప్రేమ్ కుమార్ నాయక్ ,గిరిజన నాయకులు కొల్లూరు మాజీ ఉప సర్పంచ్ నర్సింహ చారి, గోపాల్ గౌడ్ కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణం కోసం చేపట్టిన భూమి పూజ

మండల పరిధిలోని తూక్య తాండాలో ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణం కోసం చేపట్టిన భూమిపూజ కార్యక్రమంలో మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి హాజరై ఆలయ నిర్మాణం కోసం చేపట్టిన భూమి పూజ చేశారు. బీఆర్ఎస్ యువ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంతలో ఉచిత భోజనం

నవతెలంగాణ- నవాబ్‌పేట



మండల కేంద్రంలోని జేకే ట్రస్ట్ కార్యాల యంలో గత ఎనిమిది వారాలుగా ఉచిత భోజన కార్యక్రమం ఆదివారం ఆ ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి సుధాకర్ చారి ఆధ్వర్యం లో కొనసాగింది. నవాబుపేట మండల కేంద్రానికి సంత కొరకు (అంగడి) చుట్టూ ముట్టు గ్రామాల నుండి వచ్చే ప్రజలకు ఉచితంగా అన్నదానం చేశారు. శనివారం తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు ఎస్బిఐ, పోస్టాఫీసు పథకాలకు అర్హులైన వారికి ఇన్సురెన్స్ కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో పుట్టి మహేష్ కుమార్,జోగు శేషు ,పసుపుల గొల్ల బసప్ప,జోగు చందు, రఘు పాల్గొన్నారు.

కరాటే టోర్నీలో కింగ్ షోటోకాన్ విద్యార్థుల ప్రతిభ

- ఉజేఫ్ షరీఫ్‌కు బంగారు పతకం, అర్ష్ జమీల్ రజతం



నవతెలంగాణ-మహబూబ్ నగర్

ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 2న జరిగిన ఇంటర్ కళాశాల కరాటే టోర్నమెంట్ లో మహబూబ్ జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. ఆదివారం విద్యార్థులు అభినందించారు.ఈ టోర్నమెంట్ లో క్లబ్ విద్యార్థి మొహమ్మద్ ఉజేఫ్ షరీఫ్‌లో, వ్యక్తిగత కుమితే లో మెరుగైన ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించి భూపాల్లో జరిగే సౌత్ వెస్ట్ జోన్ యూనివర్సిటీ కరాటే టోర్నమెంట్ కు ఎంపికైనట్లు తెలిపారు. అదే విధంగా క్లబ్ కు చెందిన మరో విద్యార్థి అర్ష జమీల్ రెండో స్థానంలో నిలిచి రజత పతకం సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు లార్డ్స్ కళాశాల ఫిజికల్, స్పోర్ట్స్ డైరెక్టర్ హబీబ్ ఖాన్, ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కిషోర్ సింగ్‌కు మెడల్ సర్టిఫికెట్లు అందజేశారు. పతకాలు సాధించిన విద్యార్థులను మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ, క్లబ్ సభ్యులు అభినందించారు.

వరి రైతుల్లో ఆనందం..?

- బంగారాన్ని తలపించే పంట
- ఖరీఫ్‌లో చేతికి వచ్చే ఏకైక పంట వరి
- అకాల వర్షాలు వస్తే... నష్టమే అధికం
- ఇక కోతలపై దృష్టి పెట్టనున్న రైతులు

ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతుల ఇంటికి చేరే ఏకైక పంట వరి ధాన్యం. సన్నాలు సాగు చేసిన రైతులు ఐదారు నెలలు కష్టపడి వరి పంటలను కంటికి రెప్పలా కాపాడుకున్నారు.ఇప్పుడు వరి పొలాలు చూస్తే... బంగారం కప్పినట్లుగా కనిపిస్తోంది. అకాల వర్షాలు రాకుంటే ఈసారి రైతు ఇంట వరి సిరులతో కలకలాడే అవకాశాలుంటాయి. అయితే కొన్ని వరి పంటలకు అగ్గి తెగులు సోకింది. డ్రోన్‌కెమెరా, ట్రాక్టర్ల ద్వారా పిచికారి చేసి పంటలను కాపాడే ప్రయత్నం చేశారు. సాగు పనులు పూర్తి చేసిన రైతులు ఇక వరి కోతలపై దృష్టి పెట్టారు. అంతా అనుకూలిస్తే... వరి పంట మేలైన దిగుబడి ఇచ్చి రైతులకు తిండి గింజలు ఇంటికి చేరే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా వనపర్తిజిల్లాలో ఈ పంటను సాగు చేశారు. ముఖ్యంగా సప్తసముద్రాలతో పాటు రామన్‌పాడు, జూరాల కింద మొత్తం 2.50 లక్షల ఎకరాలు సాగయ్యింది. ఇక్కడ పత్తి, వేరుశనగ, కంది పంటలను తక్కువగా సాగు చేస్తారు. జూరాల కింద చెరుకు,అరటి,ఉల్లి వంటి వాణిజ్య పంటలను సాగు చేస్తారు. వర్షాలు రాకుండా ఉంటే 15 రోజుల్లో వరికోతలు పూర్తవుతాయి.



ఇక గద్వాల జిల్లాలో సైతం వరి పంట జూరాల నీటి ద్వారా సాగు చేస్తారు. ఇక్కడ అత్యధికంగా సీడ్ పత్తి సాగు చేసినా... వరి పంటను అత్యధికంగా సాగు చేస్తారు. ఇక్కడ 1.50 లక్షల ఎకరాలు సాగు చేస్తారు. నాగర్‌కర్నూల్‌లో సుమారు 4 లక్షల ఎకరాలు సాగు చేశారు.మహబూబ్‌నగర్ జిల్లా కోయిల్‌సాగర్‌లో 75 వేల ఎకరాలు, నారాయణపేట జిల్లాలో 50 వేల ఎకరాలు సాగయ్యింది. ఈ పూర్తిగా 10 రోజుల్లో కోతకు వస్తాయి. వరి కోత మిషన్‌లు సీద్ధం చేసుకున్నారు. ఒక్కో ఊరికి ఒక హార్వేస్టర్‌ను రైతులు కొనుగోలు చేశారు. కూలీల కొరత కారణంగా యంత్రాల ద్వారానే అధికంగా కోతలు చేసే అవకాశాలు ఉన్నాయి.

ఒక్కొక్క సమస్యను అధిగమిస్తూ...

వరి విత్తనం మొదలుకొని నాటు చేసి కోతల వరకు రైతులు ఒక్కోక మెట్టును అధిగమిస్తూ.. వచ్చారు. ముఖ్యంగా మొదట విత్తనం నాణ్యతపై దృష్టి పెట్టారు. అనేక మంది రైతులకు ఐదు నెలలకే పంట చేతికి వస్తుందని నమ్మించి ఆరు నెలల విత్తనాలు ఇచ్చిరు. కొందరికి హైబ్రీడ్ సీడ్ కాకపోవడం చేత విత్తనం నాసిరకంగా వచ్చింది. సన్నాలు అడిగితే దొడ్డు రకం ఇవ్వడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.నాటు వేయడానికి కూలీల కొరత రైతులను వేదించింది. ఆతర్వాత కలుపు తీత ఇప్పుడు కోతల సమయంలోనూ...రైతులు సమస్యల సుడిగుండంలో పడ్డారు. అన్ని సమస్యలను అధిగమిస్తూ... నేడు కోత దశకు చేరుకున్నారు. మరో 10 రోజులయితే పంట చేతికి వస్తే... ఆహార సమస్య సగం తీరే అవకాశాలున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- నవంబర్ 8,9 జడ్చర్లలో 20వ జిల్లా మహాసభలు
- మహబూబ్ నగర్, జడ్చర్ల ,హన్వాడలో గోడపత్రికను విడుదల
- సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

నవంబర్ 8,9 తేదీలలో జడ్చర్ల పట్టణంలో సీపీఐ(ఎం) 20వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు పిలుపునిచ్చారు.ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో సీపీఐ(ఎం) 20వ మహాసభల గోడపత్రికను సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ కిల్లే గోపాల్, ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు ఆర్ రామ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, బి చంద్రకాంత్, జిల్లా నాయకులు రాజ్ కుమార్,ఈశ్వర్, ఆంజనేయులు,రమేష్,భాస్కర్ కలసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో సీపీఐ(ఎం) పార్టీ , ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. ఆ పోరాటాలను సమీక్షించి భవిష్యత్తులో చేపట్టబోయే పోరాటాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. జిల్లాలోని ప్రధాన సమస్యలైనా పారిశ్రామిక కార్మికులు ,వలస కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు,వృత్తి దారులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కరివేనా, ఉదండాపూర్ ప్రాజెక్ట్ ల పూర్తి కోసం పోరాటాలు చేపడుతామన్నారు. నవంబర్ 8న జరిగే బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సక్సెస్ కోసం ఆహ్వాన సంఘం ఏర్పడి కృషి చేస్తుందన్నారు. మొదటి రోజు జరిగే బహిరంగ సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్, జాన్ వెస్లీ ,జయలక్ష్మి ఆర్ వెంకట్ రాములు తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు.

హన్వాడ :సీపీఐ(ఎం)20వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏ లక్ష్మయ్య అన్నారు.మహాసభలో రైతులు,



వ్యవసాయ కూలీలు, కార్మికులు, విద్యార్థులు, యువజనలు, మహిళా సామాజిక సమస్యలపైచర్చించి, రాబోయే కాలంలో ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు, ఈ మహాసభలు, తోడ్పడుతాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించకుండా, ఏ దేశ ఒకే ఎన్నిక అని ప్రజల ఆలోచనలు పక్కదారి పట్టిస్తున్నారని అన్నాడు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో వాగానాలు చేసింది. రైతు రుణమాఫీ రైతు భరోసా కౌలు రైతులకు గుర్తింపు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈనెల 8వ తేదీన జడ్చర్ల పట్టణంలో జరిగే బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.కార్యక్రమంలో మండల నాయకులు, టంకర రాములు, ఏకమయ్య,శ్రీకాంత్,ఎం రాములు, చుక్కయ్యతదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల :నవంబర్ 8,9 తేదీలలో జడ్చర్ల పట్టణంలో 20వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జడ్చర్ల తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ విగ్రాహం దగ్గర 20వ మహాసభల గోడపత్రికను విడుదల చేశారు. మహా సభలకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి , రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, సాగర్,రాష్ట్ర నాయకులు జయలక్ష్మి, ఆర్ వెంకట్ రాములు, కిల్లే గోపాల్ , జిల్లా నాయకులు హజరౌతారని తెలిపారు. ఈజిల్లా మహాసభలకు రైతులు, కార్మికులు, వ్యవసాయకూలీలు, దళితులు, విద్యార్థులు ఆధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమం లో సీపీఐ(ఎం) నాయకులు దీప్లా నాయక్, జగన్, సత్తయ్య,, అశోక్ గౌడ్, హాసన్ పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం కావాలి

- టీఎస్ యూటిఎఫ్ రాష్ట కార్యదర్శి ఎ. వెంకట్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రతి ఉపాధ్యాయుని లక్ష్యం కావాలని, నాణ్యమైన విద్యను అందించేందుకు నూతన ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని తెలంగాణ టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.వెంకట్ పిలుపునిచ్చారు.డీఎస్సీ2024 ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు ఆదివారం సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎన్.వెంకటేష్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో సర్వీస్ రూల్స్ లీవ్ రూల్స్ పై ఆయన బోధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు మాత్రమే మిగిలారని, ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకుంటేనే అందరికీ విద్య,ఉద్యోగం లక్ష్యం నెరవేరుతాయన్నారు.జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రవికుమార్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలన్నారు.కార్యక్రమంలో టీఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎస్ కిష్టయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ నర్సింలు,పి ఉమాదేవి, జిల్లా కోశాధికారి వి భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు వేణుగోపాల్, ఎం. శ్రీనివాసులు జిల్లా కార్యదర్శులు హేమంత్ కుమార్, శివరాజ్,వివిధ మండలాల బాధ్యులు జయంతి, రమేష్,అయూబ్ లతో పాటు వందమందికి పైగా నూతన ఉపాధ్యాయులు హాజరయ్యారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మిడ్జిల్ : మహబూబ్‌నగర్ ప్రభుత్వాస్పత్రిలో వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు.ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం కంచనపల్లి గ్రామానికి చెందిన నర్సింలు (45).తన వ్యవసాయ పొలంలో అక్టోబర్ 31 తేదీన తన వ్యవసాయ పొలంలో పడిపోయి ఉండగా, కుటుంబ సభ్యులు పరిశీలించగా నోటి నుంచి నూరుగు రావడంతో వెంటనే మహబూబ్‌నగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. అన్న మల్లేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఒక కుమారుడు ఉన్నారు.

చిత్రలేఖనం.. సృజనాత్మకం



- రాణిస్తున్న పాఠశాలల విద్యార్థులు
- అబ్బుర పర్చేలా ఎన్నో చిత్రాలు
- పోటీలలో ప్రశంశాలు, అవార్డులు
- ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు గురువులు
- రెయిన్బో రంగోత్సవం
- పోటీకి 1600 మంది విద్యార్థుల హాజరు

బొమ్మలు గీయడం ఓ కళ. ..అచ్చు గుద్దినట్లు సహజత్వం ఉట్టిపడేలా చిత్రాలు... చిత్రకళ అంటే విద్యార్థులకు ఎంతో ఇష్టం... చిన్న తనము నుంచి విద్యార్థులను ప్రోత్సహిస్తే అద్భుతమైన సృజాత్మకతతో కూడిన చిత్రాలు గీయగలరని రుజువు అయ్యింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని రెయిన్ బో ఉన్నత పాఠశాల యజమాన్యం పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు రెయిన్బో రంగోత్సవం పేరుతో చిత్రలేఖ పోటీలు నిర్వహించారు.



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులను వివిధ రంగాలలో వారి శక్తి సామర్థ్యాలను గుర్తించి ప్రోత్సహించేందుకు యజమాన్యాలు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తూ ఉంటారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని రెయిన్బో ఉన్నత పాఠశాల యజమానియం ప్రతి ఏడాది జూనియర్ సీనియర్ రెండు విభాగాలుగా విద్యార్థులను విభజించి పట్టణ స్థాయి చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నారు. ఆదివారం జరిగిన చిత్రలేఖన పోటీలకు 4వ తరగతి నుండి 6 వ తరగతి విద్యార్థులకు ప్రకృతిని కాపాడితే మీరు సేఫ్ అంశం,7, 8, 9 విద్యార్థు



లకు రెడ్యూస్, రియూస్, రీసైకిల్, రీస్టోర్ అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. జూనియర్ సీనియర్ విభాగాలలో 1600 మంది విద్యార్థులకు పైగా ఈ రంగోత్సవంలో పాల్గొని తమ ప్రతిభను చూపించారని నిర్వాహకులు వెల్లడించారు. బట్టీ చదువులే కాకుండా విద్యార్థుల యొక్క మేధస్సుకు పని పెట్టి ప్రోత్సహిస్తే అనేక అంశాలపై తన సృజనాత్మకత రూపంలో ప్రదర్శిస్తారని ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థుల చిత్రాలను చూసిన తర్వాత నిర్వాహకులు తమ



అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు ఈ చిత్రలేఖన పోటీల్లో ఎంతో రాణిస్తున్నారని ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.అందరినీ అబ్బురపరిచే విధంగా సహజత్వానికి దగ్గరగా విద్యార్థులు అచ్చు గుద్దినట్టుగా చిత్రాలు గీసినట్లు వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రెయిన్బో పాఠశాల విద్యార్థులు పఠనస్థాయి డ్రాయింగ్ కాంపిటీషన్ పిలుపు ఇవ్వడంతో పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నపిల్లలను ప్రోత్సహిస్తూ ఈ పోటీలకు వందల సంఖ్యలో పంపించినందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు. గెలుపొందిన విద్యార్థులకు డబ్బు బహుమతి... రెయిన్బో ఉన్నత పాఠశాల యజమాన్యం రంగో త్సవం 2024 లో మొదటి రెండవ మూడవ బహుమతులను జూనియర్ సీనియర్ విభాగాల్లో ఇస్తారు. మొదటి బహుమతి 5000/- రెండవ బహుమతి 3000/-, మూడవ బహుమతి 2000/- చొప్పున విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా నవంబర్ 14వ తేదీ బాలల దినోత్సవం సందర్భంగా అందిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మమత తెలిపారు.

రంగోత్సవం 2024 కు విద్యార్థుల నుంచి భారీ స్పందన

ప్రతి ఏడాది మా పాఠశాలలో నిర్వహించే రంగోత్సవ పోటీలకు ఈయడాది కూడా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల నుండి విద్యార్థులను ఆహ్వానించిన వెంటనే దాదాపు 1600 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాలు మా పాఠశాలకు పెట్టింది పేరు అన్నారు.ముందు ముందు ఇలాంటి అనేక వినుతున్న కార్యక్రమాలు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు వారు వెల్లడించారు. ఈ పోటీలను వైస్ ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ ఉపాధ్యాయ బృందం సమన్వయం చేసుకొని విజయవంతంగా నిర్వహించారు.

మమత, ప్రిన్సిపాల్ , రెయిన్‌బో పాఠశాల

విద్యార్థుల చిత్రలేఖనం అద్భుతం

ఆదివారం రెయిన్బో రంగోత్సవ కార్యక్రమాన్ని ప్రముఖ న్యాయవాది బీ జనార్ధన్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ పోటీలను ప్రారంభించారు. అన్ని తరగతి గదులను తిరిగి చూస్తూ చిన్నారులు వేస్తున్న చిత్రలేఖన పోటీలను ఆయన తిలకించారు. విద్యార్థులకు చదువు ఒకటే కాదు వారి నైపుణ్య శక్తికి అనుగుణంగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని ఈ రోజు ఈ రంగోత్సవంలో చిన్నారులు వేసిన చిత్రాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు భవిష్యత్తులో ఇలాంటి అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

బి. జనార్ధన్ ,ప్రముఖ న్యాయవాది

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలో ఎం.కె ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నాగార్జున విద్యాలయం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 20 వసంతాలు పూర్తి చేసుకున్న సం దర్భంగా తోటి విద్యార్థులతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. మనలో ఎవ రికి ఏ ఆపద వచ్చినా అందరం తోడుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థికి చిన్నారెడ్డి సన్మానం

నవతెలంగాణ-వనపర్తి



గోపాల్ పేట మండలానికి చెందిన కరెంటు మురళి కూతురు జయరాం కావ్య అంజలి గద్వాల్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి ఆదివారం విద్యార్థిని జయరాం కావ్య అంజలిని అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ జిల్లెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, సుధాకర్ రావ్, శ్రీను, పుల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మహాసభలను జయప్రదం చేయండి

- పార్టీ మండల కార్యదర్శి ఎం.బాల్యనాయక్



విలేకరులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ- పాన్‌గల్

మండల కేంద్రంలో సోమవారం నిర్వహించినున్న సీపీఎం మండలం 8 మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ మండల కార్యదర్శి బాల్య నాయక్ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని కొత్తపేట ఎక్స్ రోడ్ దగ్గర ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఉదయం 10:30 మహా సభలు ప్రారంభమవుతాయన్నారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 10:30కి అంబేద్కర్ చౌరస్తా నుంచి భారీ ర్యాలీ నిర్వహించ నున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న మహాసభలకు మండలంలో అన్ని గ్రామాల పార్టీ నాయకులు, ప్రతినిధులు, ప్రజలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు వేణుగోపాల్, మండల కమిటీ సభ్యులు భగత్, ఆంజనేయులు, ఎం.వెంకటయ్య, జములయ్య, భీమయ్య, నిరంజన్, తెల్లరాళ్లపల్లి గ్రామ కార్యదర్శి ముండ్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడికి మాజీ మంత్రి పరామర్శ



శ్రావణ్‌కుమార్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

గోపాల్ పేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ జిల్లా యువ నాయకుడు శ్రావణ్ కుమార్ కుమారుడు అనా రోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదివారం బుద్దారం గ్రామానికి చేరుకొని ఇంటికి వెళ్లి శ్రావణ్‌కుమార్‌ను పరామర్శించి కుమారుడి పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రావణ్ కుమార్‌కు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బి.బాలరాజు, మాన్యానాయక్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

తాసీల్దార్‌పై దాడిని ఖండిస్తున్నాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఇటిక్యాల తహసీల్దార్‌పై దాడిని ఖండిస్తున్నామని మండల ఎమ్మార్పీఎస్ నాయ కులు అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ రోడ్లు భవనాల అతిథి గృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణానికి చెందిన నరేందర్ ఇటిక్యాల తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. శుక్రవారం ఓ కాంగ్రెస్ నాయకుడు తాను చెప్పినట్లు నడుచుకోవడం లేదని దుర్భాషలాడుతూ, వాటర్ బాటిల్‌తో తహసీల్దార్‌పై దాడి చేశారన్నారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దండు శీను, ఉపాధ్యక్షుడు కృష్ణ, నాయకులు అజ్జ పాగ లక్ష్మణ్, ఏ.మాసన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి సోంబాబు, మండల నాయకులు దేవరపల్లి కురుమన్న, సహదేవుడు, రాము తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబ సభ్యుడికి నగదు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండలం తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన తెలుగు పద్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయాన్ని గ్రామ నాయకులు వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్ గారి దృష్టికి తీసుకుపోగా ఆయన ఎమ్మెల్యే మేఘారెడ్డికి తెలియపరచగా వెంటనే ఎమ్మెల్యే అభయ హస్తం ద్వారా రూ. 5 వేల ఆర్థిక సహాయం చేయాలని స్థానిక నాయకులకు ఆదేశించారు. దీంతో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వీరస్వామి నాయుడు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి నగదు అందజేశారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాలెన్న, వెంకటేష్ ,ఈదన్న, గోపాల్, తెలుగు వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీలతో కష్టాలు

- అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాలు లేక టీచర్ల అవస్థలు
- మూతపడ్డ రెండు కేంద్రాలు పట్టించుకోని పాలకులు, అధికారులు



మూతపడ్డ అంగన్‌వాడీ కేంద్రం

నవతెలంగాణ- ఆత్మకూరు

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయా పోస్టులు ఖాళీగా ఉండంతో ఇబ్బందులు పడుతున్నామని అంగన్‌వాడీ టీచర్లు వాపోతున్నారు. ఆత్మకూరు, అమరచింత మండలాల్లోని ఆత్మకూరు, తిప్పడంపల్లి సెక్టార్ పరిధిలో దాదాపు 10 ఖాళీలు, అమర చింత సెక్టార్ పరిధిలో 10 ఖాళీలు ఉన్నాయి. ఆత్మకూరు పట్టణంలో 2 కేంద్రాలకు ఆయా పోస్టులు, ఖానాపురం, తిప్పడంపల్లి గ్రామంలో రెండు, వీరరాఘవపురం, తూంపల్లి, మొట్లంపల్లి, రేచింతల, బాలకిష్టపురం, మొదలగు గ్రామాలలోని కేంద్రాలకు ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అమరచింత మండలంలోలి మండల పరిధిలోని అమరచింత పట్టణంలో ఒక కేంద్రానికి టీచర్ పోస్ట్, పిజెపి ,ఈర్లదిన్నె, గ్రామాలలోని కేంద్రాలకు టీచర్లు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే అమరచింత 7, 9 ,కేంద్రాలకు, సింగంపేట ,ఈర్లదిన్నె, పి,.నందిమల్ల 2, 3, కేంద్రాలకు, ధర్మపురం గ్రామాల కేంద్రాలకు ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాలు ఎక్కువ వయస్సు ఉండడంతో ఇటీవల పదవీ విరమణ పొందారు.. వీరు లేకపోవడంతో కేంద్రాల నిర్వహణ టీచర్లు ఒక్కరే చూసుకోవడం వల్ల తిప్పలు తప్పడం లేదని అంగన్వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇటు కేంద్రంలో వంట చేసుకోవాలి ప్రాజెక్టు పరిధిలోనీ సమావేశాలకు వెళ్లాలంటే కేంద్రంకు తాళం వేయవలసిన పరిస్థితి ఉందన్నారు. అదే విధంగా ఓటు నమోదు ప్రక్రియలు, బీఎల్ఓ విధులు చేయాలి, ఇలాంటి సమయంలో తీవ్ర అవస్థలు పడుతున్నట్లు అంగన్వాడీ టీచర్లు పేర్కొంటున్నారు. వెంటనే గ్రామాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్, ఆయా పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నారు.

అన్నీ నేనే చూస్తున్నా..



గత కొన్ని ఏండ్ల నుంచి ఆయా లేకపోవడం వలన నేను ఒక్కదాన్నే వంట చేస్తూ పిల్లల నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్నాం. వెంటనే ఆయాను నియమించాలి.

- బీ.లలిత, అంగన్వాడి టీచర్, తిప్పడంపల్లి

కేంద్రం మూతపడింది



మా గ్రామంలో అంగన్‌వాడీ టీచర్, ఆయా లేకపోవడం వలన కేంద్రం మూతపడింది, నెలకు ఒకసారి ప్రక్క గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ వచ్చి సరుకులు ఇచ్చి పోతుంది. కావున ఖాళీలను వెంటనే భర్తీ చేసి కేంద్రాన్ని ప్రారంభించాలని కోరుతున్నాం'

- బీ. వెంకటమ్మ, మేడపల్లి

ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేయాలి



2002లో ఈ ప్రాంతంలో ఏర్పడిన ఈ కేంద్రాలు ప్రారంభంలో ప్రజాప్రతినిధులకు సూచించిన వారికి నియామకాలు జరిగినవి. రాను రాను ప్రజాప్రతినిధులు రాజకీయ జోక్యం ఎక్కువగా ఉండడంతో అధికారులకు తలనొప్పిగా మారడంతో నియామక ప్రక్రియను ఆన్లైన్ పద్ధతిలో మార్చడం జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ కమిషనర్ జిల్లాలోని ఖాళీలను గుర్తించి ఆన్లైన్ ప్రక్రియలో నియామకాలు కొనసాగిస్తారు. జిల్లాల వారీగా ప్రకటన విడుదల చేసి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తారు, ఒక గ్రామం, ఒక కేంద్రానికి ఒక రిజర్వేషన్ ప్రక్రియ ఉంటుంది. ఆ గ్రామానికి ఆ రిజర్వేషన్ కలవారు ఆన్లైన్లో దరఖాస్తు చేస్తే దరఖాస్తు చేసుకున్న వారి వర్జినల్ ధృవపత్రాలను కలెక్టర్ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించి దరఖాస్తు చేసుకున్న వారిలో ఎక్కువ విద్యార్హత, మార్కులు ఎక్కువ ఉంటే వారికి ప్రాధాన్యత ఇస్తారు. నియామక ప్రక్రియ ప్రస్తుతం ఈ విధానం కొనసాగుతున్నది. దీనిలో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా అధికారులు చర్యలు తీసుకొని నియామకాలు చేపడతారు.

- శ్రీహరి, సీఐటీయూ జిల్లా నాయకుడు, ఆత్మకూరు

ప్రజా అవసరాల కోసం ప్రభుత్వం పని చేస్తుంది

- సంత స్థలం విషయంలో తప్పుడు ప్రచారాలు మానుకోండి
- రోడ్డు విస్తరణ బాధితులకు న్యాయం చేస్తాం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ -పెబ్బేరు

ప్రజల అవసరాల కోసం ప్రభుత్వం పని చేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం రాత్రి పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దశాబ్ద కాలం నుంచి పెబ్బేరులోని వేణుగోపాలస్వామి ఆలయ భూమిలో ప్రతి శనివారం సంత జరుగుతుందన్నారు. సంత ద్వారా వేలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారన్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల దేవాలయం పేరిట ఉన్న భూమి పూజారుల పేరిట మార్చారన్నారు. దానిపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు స్థలాన్ని చేజిక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేసేందుకు స్థలాన్ని ఇతరుల పేరుట జిల్లా ఉన్నత అధికారులను సైతం ప్రలోభ పెట్టి స్థలాన్ని వ్యక్తుల పేరిట మార్చారని గుర్తు చేశారు. హైకోర్టులో సైతం స్థలం పూజారులకే చెందుతుందని ఇటీవల తీర్పు వచ్చిందని ఇక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. న్యాయస్థానం పై తమకు గౌరవం ఉందని అలాంటిది తామే న్యాయస్థానానికి స్థలం జోలికి వెళ్లమని లిఖితపూర్వకంగా రాసిచ్చామని తప్పుడు ప్రకటనలు చేయడం సరైనది కాదన్నారు. అలాంటి ఆధారాలు ఏమైనా ఉంటే బయటపెట్టాలని, లేనిపోని ఆరోపణలు చేయ డం తగదన్నారు. సంత స్థలంలో యధావిధిగా వ్యాపార లావాదేవీలు కొనసాగు తాయని అందుకు ప్రభుత్వం చొరవ తీసుకుంటుందన్నారు. సాధారణంగా ప్రాజెక్టుల నిర్మాణంలో కానీ రైల్వేలైన్ నిర్మాణంలో కానీ భూములు కావాల్సి ఉన్న ప్పుడు ప్రైవేటు భూములైన ప్రభుత్వం స్వాధీనం చేసుకుని వారికి వేరే భూములు చూపిస్తారని ఇక్కడ కూడా అలాంటి ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ప్రజలెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు.



రోడ్డు విస్తరణ బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

బాధితులకు న్యాయం చేస్తాం

పెబ్బేరు నుంచి వనపర్తి వెళ్లే రహదారి విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. శనివారం రాత్రి ఇల్లు కోల్పోయిన బాధితులతో ఎమ్మెల్యే మెఘారెడ్డి సమావేశమై వారి అభిప్రాయాలను తీసుకున్నారు. మొత్తం146 ఇండ్లు విస్తరణలో పోగా పూర్తిగా 47 లో పోయాయని, అందులో పది మంది లబ్ధిదారులు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి వెళ్లేందుకు అంగీకరించారన్నారు. మిగతావారు పట్టణ పరిధిలోని ప్రభుత్వ స్థలాల్లో ఇంటి స్థలాలు కావాలని కోరగా రెవెన్యూ అధికారులతో, కలెక్టర్‌తో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. వెంటనే రోడ్డు విస్తరణ పనులు కూడా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని రెడ్డి, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను బీసీ కమిషన్ చైర్మన్ దృష్టికి తేవాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

నవతెలంగాణ -పెబ్బేరు

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 8న ఉదయం 10 గంట లకు బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు అభిప్రాయ సేకరణ ఉంటుందని ఈ సందర్భంగా బీసీ నాయకులు బీసీలకు కావలసిన వివిధ అంశాలపై విజ్ఞప్తులు అందించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్ అన్నారు. ఆదివారం పెబ్బేరు ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరిగితే సహించేదే లేదన్నారు.నాలుగు శాతం ఉన్న జనాభాకు 10 శాతం రిజర్వేషన్లా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో బీసీల వాటా ఎంతో తేల్చాలన్నారు. మేమెంతో మాకంత వాటా బీసీల డిమాండ్లను ప్రభుత్వం ముందు ఈడబ్ల్యూఎస్, ఎమ్మెస్ ఎంతతో పాటు కులగణన అనే అంశంపై తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ కులాలు అప్రమత్తంగా ఉంటూ రాబోవు రోజులలో ల్లో ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యన విడుదల చేసిన జీవో 18 కొంత ఆహ్వానించదగ్గ పరిణామమని, ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేసేదాకా అప్రమత్తంగా ఉండాలన్నారు.కులగణన చేసి, స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారంగా 42 శాతాన్ని కేటాయించి వారి నిబద్ధతను నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అన్ని రంగాల్లో బీసీల వాటా కోసం పోరాటం ఉధృతం చేయాలన్నారు. గత కొన్ని ఏళ్లుగా బీసీలకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతోందన్నారు. బీసీల వాటా తేల్చకుండా ఎన్నికలలో బీసీ వర్గ ప్రజలకు అన్యాయం చేసారు అని, ఇక రానున్న రోజులో బీసీలు అంతా సంఘటితంగా పోరాడి తమ హక్కును సాధించుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన కుల గణన జీవోతో మనం సంతృప్తి చెందకుండా, అప్రమత్తంగా ఉంటూ ముందు కు సాగాలన్నారు. కులగణన విషయంలో అగ్రవర్ణాల ఆధిపత్య పోరుతో పాటు, ఎన్నో కుట్రలు, కుతంత్రాలు దాగుండే అవకాశం ఉందన్నారు. దీంతో బీసీ వాదులంతా అప్రమత్తంగా ఉండాలని ఎన్నికలలో బీసీ వాదులను గెలిపిం చుకునేలా ఏకం అవ్వాలన్నారు. బీసీ ఉద్యమాన్ని అన్ని రంగాల్లో ఉధృతం చేయా ల్సిన అవసరం ఉందన్నారు. సమగ్ర కులగణనపై స్పష్టత తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలమేరకు బీసీ కమిషన్ చేపడుతున్న సమగ్ర కులగణన, స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ బహిరంగ విచారణను స్వాగతిస్తూనే, సరైన విధి విధానాలు ప్రకటించి బహిరంగ విచారణ చేపట్టాలని బీసీ సమాజం డిమాండ్ చేస్తోందన్నారు. సమగ్ర కుల జనగణనపై స్పష్టమైన విధివిధానాలతో బహిరంగ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. బహుజన వర్గాలకు తీవ్ర నష్టం చేసే జి ఓ నెం 29 తెలంగాణ ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ దేశ వ్యాప్తంగా బహుజన వర్గాలకు తీవ్ర నష్టం చేస్తున్న ఈ డబ్లూఎస్ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి విగ్రహావిష్కరణ



విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

నవతెలంగాణ -పెబ్బేరు

మండలంలోని యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం సరస్వతీదేవి విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పలుస శంకర్‌గౌడ్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటు చేయడంపై గ్రామస్తుడు సుదిరెడ్డి శ్రీహరిరెడ్డి ఆయన తండ్రి నరేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు నరేందర్ రెడ్డి, బాబు స్వరాజ్యం రెడ్డి, ఎంపీటీసీ రవికుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జయమ్మ మన్నెం, వినోద్, ఉపాధ్యాయులు, వెంకటేశ్వర్లు, మొహినోద్దీన్, ఈశ్వర్ రెడ్డి, రమేష్, శివాని, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి



డ్రైనేజీని పరిశీలిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని బాలకృష్ణ పాఠశాల డ్రైనేజీ లీకేజీ కావ డంతో మురుగునీరు గ్రామంలో రోడ్లపై ప్రవహించి దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీని సరిచేసి తమ ఇబ్బందులు తీర్చాలని మాజీ సర్పంచ్ తుకారం నాయక్, గాంగ్యా నాయక్, మహమ్మద్, చాంద్ పాషా, గ్రామస్తులు కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ- వనపర్తి



రెవల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన లిబింపావు పోషమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయాన్ని ఉమ్మడి మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.పర్వతాలు ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్యశిలారెడ్డికి వివరించగా ఆయన మేఘన్న అభయహస్తం ద్వారా బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసహా యం అందజేశారు. ఆయన వెంట కిల్లే బిరయ్య, బంకల శాంతయ్య , బందేల రవి, బంకల పుల్లయ్య, బంకల శేఖర్, బంకల శ్రీను, బంకల నిరంజన్, కతాలు , శ్రీను, నాగశేషు తదితరులు ఉన్నారు.

వనపర్తి పట్టణంలో హరిజనవాడ 21 వ వార్డుకు చెందిన ఈరపోగు ఎల్లమ్మ భర్త వీరబాబు దావీదు ఆదివారం మృతి చెందగా ఈ విషయాన్ని కౌన్సిలర్ బి. వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే మేఘా రెడ్డికి సమాచారం ఇవ్వగా ఆయన బాధితకుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్‌కు సూచించారు. దీంతో ఆయన బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు. ఆయన వెంట ఇంద్ర నాగన్న , మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్, కోయిలకొండ ఉదయ్ తదితరులు ఉన్నారు.

జిల్లా కేంద్రంలోని 8 వ వార్డుకు చెందిన విభూతి వెంకటమ్మ మృతి చెందగా కౌన్సిలర్ విభూతి నారాయణ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తేగా ఆయన పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ చందర్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్ లక్ష్మీ రవియాదవ్, ఆర్ బి.రవి సాగర్ తదితరులు ఉన్నారు.



ప్రజా పోరాటాలను ఉధృతం చేయండి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-కందనూలు

ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం మోహన్ అధ్యక్షతన సీపీఐ(ఎం) మండల ఏరియా మహాసభ నిర్వహించారు. మహాసభకు ముందుగా ప్రారంభ సూచికంగా ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) జెండాను సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అబ్దుల్లా ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల మధ్య మతోన్మాదాన్ని పెంచుతూ మత ఘర్షణలు సృష్టిస్తుందని కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు. సంపన్న వర్గాలకు ఊడిగం చేస్తూ, కార్మికుల, ప్రజల కడుపు కొడుతుందని విమర్శించారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా చేసి కార్మిక వర్గం కడుపు కొడుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. మహాలక్ష్మి ఉచిత బస్సు సౌకర్యం తప్ప, రైతు రుణమాఫీ అరకొర చేసి చేతులు దులుపు ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, కందికొండ గీత, జిల్లా కమిటీ సభ్యులు కొంపల్లి అశోక్, పొదిల రామయ్య, ఫసియుద్దీన్, సురేష్, కృష్ణ, వెంకటేష్, నరసింహ, నాగరాజు గౌడ్, శ్రీనివాసులు, కవిత, శ్రీలక్ష్మి, ఈశ్వరమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా రామయ్య

నవతెలంగాణ-కందనూలు



సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ మండల కార్యదర్శిగా పొదిల రామయ్య ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. నాగర్‌కర్నూల్ మండలంలో నిర్వహించిన వివిధ ప్రజా ఉద్యమాలు, కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారు. పొదిల రామయ్య మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పార్టీని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

హామీలు గాలికొదిలేశారు

• జాతీయ కోర్ కమిటి కో-చైర్మన్ అందె రాంబాబు



నవతెలంగాణ-కందనూలు

ఎన్నికల ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారని జాతీయ కోర్ కమిటి కో-చైర్మన్ అందె రాంబాబు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో వీహెచ్‌పీఎస్ కార్యవర్గ సమావేశం బాబు జగ్జీవన్ రామ్ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్ రూ.4వేల నుంచి రూ.6వేల పెంచడంతో పాటు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని సీఎం గాలికొదిలేశారని దుయ్యబట్టారు. తమ డిమాండ్ల పరిష్కారానికి ఈనెల 16 నుంచి 23 వరకు కలెక్టరేట్ల వద్ద రిలే నిరాహార దీక్షలు ఉంటాయని తెలిపారు.

వీధి దీపాలను ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ-బిజినేపల్లి

రోడ్డు వెంట ఉన్న వీధి దీపాలను పునరుద్ధరించాలని మాజీ సర్పంచ్ అతి నారపు తిరుపతయ్య, మండల కిసాన్ సంఘ్ అధ్యక్షుడు మండల మధుబాబు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. విద్యుత్ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని విద్యుత్ సమస్యలున్న ప్రజలు ఫిర్యాదులు అందజేయాలని సూచించడంతో మండలంలోని ఖానాపూర్ గ్రామస్తులు ఆదివారం జిల్లా విద్యుత్ శాఖ అధికారికి వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. ఖానాపూర్ నుంచి పాలెం వెళ్ళే ప్రధాన రహదారి వెంట, ఉన్న విద్యుత్ దీపాలు రెండు, మూడేళ్ళుగా వెలగకపోవడంతో బస్సు సౌకర్యం లేక రాత్రి సమయంలో నడుచుకుంటూ వచ్చే పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. సానుకూలంగా స్పందించిన విద్యుత్ శాఖ ఎస్ఈ పునరుద్ధ రణ చేయాలని మండల విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు.

నీటి సంపులో పడి బాలుడు మృతి

నవ తెలంగాణ- వంగూరు



వంగూరు మండలంలోని వంగూరు గేట్ దగ్గర నివాసం ఉంటున్న సంధ్య రమేష్‌ల చిన్న కుమారుడు 2సంవత్సరాల సత్యదేవ్ ఇంటి ముందు ఆడుకుంటుండగా ప్రమాదశవాత్తు నీటి సంపులో పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాలుడిని తీసి 108 వాహనానికి సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న 108సిబ్బంది పైలట్ శ్రీశైలం, ఈఎంటి వెంకటేష్ కల్వకుర్తి లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు అప్పటికే బాలుడు చనిపోయినట్లు నిర్ధారించారు. బాలుడు చనిపోవడంతో కుటుంబం సభ్యులు కన్నీటి పర్యాంతమయ్యారు.

'అవినీతి రహిత సమాజమే ధ్యేయం'



నవతెలంగాణ-కల్వకుర్తి

పారదర్శకత, అవినీతి రహిత సమాజమే ధ్యేయంగా, జవాబిదారితనం అధికారుల్లో పెంపొందించే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు గద్దే శ్యాం ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందమళ్ళ సుధాకర్‌లు అన్నారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర 4వ మహాసభలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పారదర్శకత, అవినీతి రహిత సమాజమే ధ్యేయంగా, జవాబిదారితనాన్ని అధికారుల్లో పెంపొందించే విధంగా ఆర్టీఐ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సమాచార హక్కు చట్టం విధి విధానాలు గ్రామస్థాయి వరకు చేర్చి, ప్రతి ఒక్కరూ అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని, సమాచార అప్పుడు రక్షణ చట్టం 2005 యొక్క విధి విధానాలు ప్రజలలోకి తీసుకువెళ్లాలని, ప్రజలకు ప్రజలకు, ప్రభుత్వం అధికారులకు మధ్య ప్రతి ఆర్టీఐ కార్యకర్తలు వారధిలాగా పని చేయాలన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర అధ్యక్షురాలు హేజమ్మ మాట్లాడుతూ జోగిని వ్యవస్థను రద్దేయే వరకు మన కృషి చాలా గొప్పదని, మహిళలపై జరిగే అకృత్యాలను అడ్డుకోవాలని, చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని కోరారు. రాష్ట్ర లీగల్ అడ్వైజర్ హైకోర్ట్ అడ్వకెట్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ అవినీతి లేని దేశం డెన్మార్క్‌ను ఆదర్శంగా తీసుకొని మన దేశాన్ని కూడ అవినీతి లేని దేశంగా మన దేశం ఉండేలాగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భోజరాజు ప్రశాంత్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నెమ్మాది వెంకటేశ్వర్లు,రాష్ట్ర ట్రెజరీ బాబా, రాష్ట్ర మహిళా కన్వీనర్ సాత్విక రెడ్డి, మోగిలి శేఖర్, కిరణ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వాడే కర నరసింహులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కరుణాకర్, రాష్ట్ర ఆర్గనైజర్ విద్యాసాగర్, రాష్ట్ర మీడియా కన్వీనర్ వెంకట రాథోడ్, సెక్రెటరీ రత్నాకర్ సెక్రటరీ రత్నాకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారినప్పటికీ.. కార్మికుల తలరాతలు మారడం లేదు

• సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అంజనేయులు



కల్వకుర్తి టౌన్ : రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పటికీ కార్మికుల తలరాతలు మారడం లేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు అన్నారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలోఆదివారం నిర్వహించిన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో మొండి వైఖరి అవలంభిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అమలు చేసిన మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. గ్రామపంచా యతీ కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం లభించే విధంగా వేతనాలు ఇవ్వాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 6న జిల్లా కలెక్టర్ కార్యాలయం మొదట ధర్నా చేపడుతున్నట్లు చెప్పారు. సమావేశంలో యూనియన్ నాయకులు మహేష్, శంకర్, అర్జున్, లక్ష్మమ్మ, కృష్ణమ్మ మంజుల, బాలమ్మ, శ్రీనివాసులు, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమరానికి చకచక జరుగుతున్న ఏర్పాట్లు

• ఇప్పటికే గ్రామాల వారిగా ఓటరు జాబితా రెడీ..
• బీసీ గణన తర్వాతే రిజర్వేషన్లు ఖరారు అయ్యే అవకాశం
• గ్రామాలలో నెలకొన్న పంచాయతీ ఎన్నికల సందడి

నవతెలంగాణ -కల్వకుర్తి

సంక్రాంతి పండుగకు ముందు తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో స్థానిక ఎన్నికల సమరానికి చకచక ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఇప్పటికే గ్రామాల వారీగా ఓటర్ జాబితాలు అధికారులు సిద్ధం చేసి రెడీగా ఉంచారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు వారాలపాటు కులగణన జరుగుతున్న నేపథ్యంలో కుల గణన వివరాలు వచ్చిన వెంటనే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సంబంధిత శాఖ అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీచేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోని జనవరి లోపు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ప్రారంభించారు. కుల గణనకు సంబంధించిన వివరాలు వచ్చిన వెంటనే గ్రామపంచాయతీల రిజర్వేషన్లు ఖరారు అయ్యే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలకు కసరత్తు ప్రారంభించిన నేపథ్యంలో గ్రామాలలో అప్పుడే పంచాయతీ ఎన్నికల హడావిడి మొదలైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ(ఎం), సీపీఐ తదితర పార్టీల నాయకులు రాబోయే పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్‌గా గెలుకునేందుకు ఇప్పటినుంచి ప్రయత్నాలు మొదలుపెట్టారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి పేరుతో ముందుకు సాగుతున్నారు. గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నిధులు పెద్ద మొత్తంలో విడుదల చేశారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి, తదితరపథకాల పేరుతో రాబోయే పంచాయతీ ఎన్నికలలో గెలవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు మాత్రం గతంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను



ప్రజలకు వివరిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఎన్నికలలో గెలవడానికి ప్రయత్నిస్తున్నారు. బీజేపీ నాయకులు మాత్రం నరేంద్ర మోడీ జపం చేస్తూ ముందుకు సాగుతున్నారు. కమ్యూనిస్టు పార్టీల నాయకులు మాత్రం ప్రజా ఉద్యమాల ఊపిరిగా ముందుకు సాగుతూ ప్రజలను కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.

• **కల్వకుర్తి మండలంలో 24 గ్రామాలు 30,962 ఓట్లు..!**

కల్వకుర్తి మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 214 వార్డులు ఉన్నాయి.మండలంలో మొత్తం 30,962 మంది ఓటర్లు ఉన్నారు. గ్రామాల వారిగా ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. బెక్కెర గ్రామంలో మొత్తం 8 వార్డులు ఉండగా పురుషులు 229, మహిళలు 222, మొత్తం 451 ఓట్లు ఉన్నాయి. గుండూరులో మొత్తం 10 వార్డులు ఉండగా పురుషులు 896, మహిళలు 885, మొత్తం ఓట్లు 1781, జంగారెడ్డిపల్లిలో మొత్తం 8 వార్డులు ఉండగా పురుషులు 320, మహిళలు 336, మొత్తం 656 ఓట్లు, జీడిపల్లిలో మొత్తం 6వార్డులు ఉండగా పురుషులు 394, మహిళలు 414 మొత్తం 808 ఓట్లు, జీడిపల్లి తండాలో 6 వార్డులు ఉండగా పురుషులు 173, మహిళలు 173 మొత్తం 346 ఓట్లు, జిల్లెల్లలో మొత్తం 8 వార్డులు ఉండగా పురుషులు 459, మహిళలు 481, మొత్తం 940 ఓట్లు, కురుమిద్దలో మొత్తం 8 వార్డులు ఉండగా పురుషులు 541, మహిళలు 548, మొత్తం 1089 ఓట్లు, లింగసానిపల్లిలో మొత్తం 8 వార్డులు ఉండగా పురుషులు 700 మంది, మహిళలు 702, మొత్తం 1402 కోట్లు, మార్చాలలో మొత్తం 12 వార్డులు ఉండగా పురుషులు 1633, మహిళలు 1624, మొత్తం 3257 ఓట్లు, ముకురాలలో మొత్తం 10 వార్డులు ఉండగా పురుషులు 754, మహిళలు 780, మొత్తం 1534 ఓట్లు, పంజుగులలో మొత్తం పని వార్డులు ఉండగా పురుషులు 993, మహిళలు 975, మొత్తం 1968 ఓట్లు, రఘుపతి పేటలో మొత్తం 10 వార్డులు ఉండగా మహిళలు పురుషులు 968, మహిళలు 916 మొత్తం 1884 ఓట్లు, సుద్దకల్‌లో మొత్తం 8 వార్డులు ఉండగా పురుషులు 442, మహిళలు 438, మొత్తం 880 ఓట్లు, తర్నికల్‌లో మొత్తం 12 వార్డులు ఉండగా పురుషులు 1352, మహిళలు 1325, మొత్తం 2677 ఓట్లు, తాండ్రలో మొత్తం 12 వార్డులు ఉండగా పురుషులు 1080, మహిళలు 1044 మొత్తం 2,124 ఓట్లు, తర్నికల్ తాండలో మొత్తం 6 వార్డులు ఉండగా పురుషుల ఓట్లు 263, మహిళల ఓట్లు 253, మొత్తం 516 ఓట్లు, తోటపల్లిలో మొత్తం 10 వార్డులు ఉండగా పురుషులు 772, మహిళలు 715, మొత్తం 1487 ఓట్లు, తుర్కలపల్లిలో మొత్తం 8 వార్డులు ఉండగా పురుషుల ఓట్లు 482, మహిళలు 454, మొత్తం 936 ఓట్లు, వెంకటాపూర్ తాండలో మొత్తం 6 వార్డులు ఉండగా పురుషులు 147, మహిళలు 137 మొత్తం 254 ఓట్లు, వెంకటాపూర్‌లో మొత్తం 8 వార్డులు ఉండగా పురుషులు 410, మహిళలు 382, మొత్తం 792 ఓట్లు, వేపూరులో మొత్తం 8 వార్డులు ఉండగా పురుషులు 514, మహిళలు 529, మొత్తం 1043 ఓట్లు, ఎంగంపల్లిలో మొత్తం 8 వార్డులు ఉండగా పురుషులు 499, మహిళలు 501, మొత్తం ఒక వెయ్యి ఓట్లు ఉన్నాయి. ఎల్లికల్‌లో మొత్తం 10 వార్డులు ఉండగా పురుషులు 897, మహిళలు 872, మొత్తం 1769 ఓట్లు ఉన్నాయి. ఎల్లికట్టలో మొత్తం 8 వార్డులో ఉండగా పురుషులు 673, మహిళలు 665, మొత్తం 1338 ఓట్లు ఉన్నాయి.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం





నవతెలంగాణ-అచ్చంపేట

మండల పరిధిలోని నడింపల్లి గ్రామ శివారులో శ్రీ వేంకటేశ్వర కాటన్ జన్నింగ్ మిల్‌లో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదివారం ప్రారంభించారు. ప్రభుత్వ నిర్ణయించిన నిబంధనల ప్రకారం రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు దళారులకు కత్తిని విక్రయించకుండా సీసీఐ కొనుగోలు కేంద్రంలోని పత్తిని విక్రయచాలని సూచించారు.

• **కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలి..**

అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలోనే పేరుగాంచిన మద్రాస్‌కు చెందిన శంకర నేత్రలయం వారు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన ఉన్న ఊరును అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డిని అభినందించారు. భవిష్యత్తు కాలంలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి మరెన్నో పేద ప్రజల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషి శరీరంలో ప్రధాన అవయం కన్ను కళ్ళు లేకపోతే ఈ ప్రపంచమంతా చీకటిమయంగా ఉంటుందని, కన్ను ద్వారానే పరిజ్ఞానం జ్ఞానం వస్తుందని, చాలామంది పేదలు కంటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మద్దిమడుగు సమీపంలో కృష్ణానది పైన తీగల వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించాలని నల్లమల్ల ప్రాంత ప్రజల తరఫున జలంధర్ రెడ్డి మంత్రికి ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అనుమతితో ముఖ్యమంత్రి సహకారంతో ఖచ్చితంగా తీగల వంతెన నిర్మాణానికి కృషి చేస్తామని మంత్రి తెలిపారు.

• **అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాంచిన మండల పరిధిలోని ఉమామహేశ్వర దేవాలయం అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం కోటి 20 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముందుగా రూ.50 లక్షలు నిధులు కావాలని విజ్ఞప్తి చేశారని, ఇచ్చిన మాట ప్రకారంగా రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలో ప్రకృతి ఇచ్చిన అందమైన వాతావరణాన్ని పర్యాటకుల కోసం మరింత అభివృద్ధి చేస్తామన్నారు. పురాతనమన దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి నూతల పర్యాటకులను ఆకర్షించే విధంగా రూపొందిస్తామన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలోని అక్కమాదేవి గృహాలు, కదిలివనం, మల్లెల తీర్థం సలేశ్వరం, లొద్ది మల్లయ్య అంతర్గంగా, మద్దిమడుగు ఇలా 15 పురాతన పేరుగాంచిన ప్రసిద్ధిగాంచిన ఆలయాలు ఉన్నాయి. వాటిని పర్యాటక కేంద్రంగా మార్చాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆయా కార్యక్రమాలలో దేవస్థానం కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్, విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్, నాయకులు గోపాల్ రెడ్డి రామనాథం ఉన్నారు.

వైఫల్యాలను ఎండగట్టేందుకు భరోసా యాత్ర

• పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి
• యధావిధిగా డిసెంబర్ 7న నిరసన దీక్ష
• మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నాగం జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ - కందనూలు

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్న రాష్ట్రంలో అసమర్థ పాలన వల్ల అభివృద్ధి శూన్యమని, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరించేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో భరోసా యాత్ర చేపట్టనున్నట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాలనలో పూర్తిగా వైఫల్యం చెందడం వల్ల మంత్రులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు, కాంట్రాక్టర్లతో కుమ్మక్కు కావడం వల్ల ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని, పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేయడంలో ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి లేదన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని మూడవ ప్యాకేజీ పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయకపోతే డిసెంబర్ 7న చేపడుతానన్న నిరసన దీక్ష యధావిధిగా కొనసాగుతుందన్నారు. కాల్వల సామర్థ్యాన్ని పెంచి రిజర్వాయర్లను పూర్తిచేస్తే భూగర్భ జలాలు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయాలని మంత్రులు పేర్కొన్నారని మరి ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పార్టీకి చెందిన ముఖ్య నేతలు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు కావస్తున్న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నీట మునిగిన మోటర్లను ఎందుకు పట్టించుకోవడంలేదని, బురదలో ఇరుక్కున్న మోటార్లను నీటితో కడిగారే తప్పా వాటిని మరమ్మతులు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అక్కడ రెండు మోటర్లు పనిచేయవని అధికారులు స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని కూడా గోప్యంగా ఉంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేఎల్ఐ ప్రాజెక్టు 300 మీటర్లలోనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను ప్రారంభించిన



రోజే తాము పేర్కొనడం జరిగిందని, బ్లాస్టింగ్ జరిగే సందర్భంలో జేఎల్ఐ ప్రాజెక్టు మోటార్లకు ప్రమాదం ఏర్పడుతుందని, అయినప్పటికీ నిర్లక్ష్యం చేశారని అందువల్లే మోటర్లు నీట మునిగాయని ఆరోపించారు. 2016లో టెండర్లను పిలవడం జరిగిందని, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని రిజర్వాయర్లను నింపడం వల్ల వేలాది ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని, అయినప్పటికీ ప్రభుత్వం దృష్టి సారించకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలకు వ్యక్తిగత ఆదాయం పెంచుకోవడంపై ఉన్న దృష్టి ప్రజల సమస్యలపై లేదని విరుచుకు పడ్డారు. గుడిపల్లి రిజర్వాయర్ ప్రాంతంలో మంత్రి జూపల్లి అనుచరులు గతంలో తనపై దాడీ చేశారని అక్రమ కేసులు నమోదు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా జలాల వినియోగం హక్కులను తెలంగాణ ప్రాంతంలో కాపాడాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో వివిధ శాఖల మంత్రులు ఆయా శాఖల పనితీరుపై ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ఒక్క శాఖలో కూడా మంత్రులు చిత్తశుద్ధిగా పనిచేయడం లేదని విమర్శించారు. 6 గ్యారంటీలలో మహిళలకు ఇచ్చిన రూ.2500 పంపిణీ హామీ ఏమైందని, రైతులకు ఇస్తామన్న భరోసా ఎటు పోయిందని, ఇందిరమ్మ ఇండ్లు ఎక్కడికి పోయాయని ఎద్దేవచేశారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో మంచినీటి ట్యాంకుల నిర్మాణాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు, పేదలకు భూపంపిణీ, ఇళ్లస్థలాల పంపిణీ, ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు, గ్రామాలకు రహదారులను మంజూరు చేయడం జరిగిందన్నారు. పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అవగాహన లేకపోవడం వల్ల రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. రాహుల్ గాంధీ రాష్ట్ర పర్యటన సందర్భంగా మంత్రివర్గ విస్తరణపై నీతివంతమైన పాలన అందించడంపై పెండింగ్ ప్రాజెక్టుల పూర్తిపై రైతు భరోసా, పింఛన్లు పెంచడంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు అర్థం రవి, బాలా గౌడ్, లక్ష్మయ్య, అహ్మద్, సత్యం, వెంకటేష్, వెంకటస్వామి, అర్జునయ్య, సుబ్బయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

చౌదర్పల్లిలో 11 మేకలు చోరీ.. కేసు నమోదు

వెల్దండ : మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన బండ రాములుకు చెందిన 11 మేకలను శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడినట్లు బాధితుడు తెలిపారు. ఎస్సై కురుమూర్తి వివరాల ప్రకారం.. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బండ రాములు గ్రామంలోని ఇంటి పక్క ఖాళీ స్థలంలో జాలి సహాయంతో దొడ్డి ఏర్పాటు చేసి తనకున్న 16 మేకలను దొడ్డిలో ఉంచి శనివారం రాత్రి 10గంటల ప్రాంతంలో ఇంటికి వెళ్లి నిద్రించినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 4గంటల సమయంలో రాముడు లేచి దొడ్డి వద్దకు వెళ్లి చూడగా అందులోని 11 మేకలు లేకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. చుట్టూ పక్కల గ్రామంలో ఎక్కడ వెతికిన మేకలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



పెండింగ్ వేతనాల కోసం.. ఎదురు చూపులు

నవతెలంగాణ - కందనూలు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలను మంజూరు చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కావలి కృష్ణ అన్నారు. ఆదివారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 1654 మంది అతిథి అధ్యాపకులు చాలీచాలని వేతనాలతో పేద, మధ్య తరగతి విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నామన్నారు. కళాశాలలు ప్రారంభమై 6నెలలు గడుస్తున్నా. ఇంతవరకు వేతనాలు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న 5 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన కూడా ఇంటర్ బోర్డు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటి వరకూ జీతాలు చెల్లించకపోవడంతో అవస్థలు పడుతున్నామని, కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో పొందుపరిచిన విధంగా రూ.42వేలు నెల వేతనం సంవత్సరం మొత్తం ఇచ్చే విధంగా అమలు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకులు దాదాపు 11 ఏళ్లుగా పనిచేస్తున్నామని,హైకోర్టు ఆదేశాల మేరకు ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఆలోచించి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఇప్పటి రాష్ట్ర మంత్రులను భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, సీతక్క, కొండ సురేఖ, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, వంటి ముఖ్యులను గాంధీ భవన్‌లో కలిసి విన్నవించుకున్నట్లు పేర్కొన్నారు. కోదండరాం, తీన్మార్ మల్లన్న వంటి వారి సలహా మేరకు రాష్ట్రవ్యాప్తంగా సూపర్ న్యూమరి పోస్టులు క్రియేట్ చేసి పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల జీవితాలు కాపాడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవీందర్ రెడ్డి, అరుంధతి, కిరణ్, రామారావు, గంధం నాగరాజు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగి కుటుంబానికి చేయూత



నవతెలంగాణ - కల్వకుర్తి

బల్మూరు మండలంలోని కొండనాగుల గ్రామానికి చెందిన అసిస్టెంట్ లైన్‌మెన్ శంకర్ ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో విద్యుత్ ఎంప్లాయిస్ 327 యూనియన్ నాయకులు స్పందించి తోచిన సహాయం చేసినట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ చారి ఆదివారం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం బాధిత కుటుంబానికి రూ.లక్ష 6,720ల ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. తోటి ఉద్యోగికి ఆర్థిక సహాయం చేసిన విద్యుత్ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు లాలయ్య, తిరుపతయ్య, డివిజన్ నాయకులు లక్ష్మయ్య, శ్రీధర్ చారి, వేణు, సబ్ డివిజన్ నాయకులు శేఖర్ గౌడ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి

-ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ

నవతెలంగాణ-కందనూలు



కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులను గుర్తించి కళాకారులకు పింఛన్ సౌకర్యాన్ని, గుర్తింపు కార్డులను, ఇండ్ల స్థలాలను, ఇంటి నిర్మాణం కోసం రూ.10లక్షలు ఇవ్వాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో నాగర్‌కర్నూల్ ప్రజానాట్య మండలి ముఖ్య కార్యకర్తల సమావేశం విజయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ ముఖ్య కార్యకర్తల సమావేశానికి 8 మండలాల నుండి కళాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజానాట్య మండలి సంస్థ 1943లో ఏర్పడిందని, ఈ సంస్థలో వందల మంది కళాకారులు పనిచేస్తున్నార న్నారు. నిరంతరం ప్రజల సమస్యల మీద కార్మికులు ఉద్యోగులు వీరి సమస్యల మీద నిరంతరం పనిచేస్తున్న సంస్థ ప్రజానాట్య మండలి కళాకారుల సంస్థ అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్న ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఒక్క ఫ్రీ బస్సు తప్ప మిగతా 5 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమయ్యిందన్నారు. ఈ పథకాలను ప్రజలకు అందించకుంటే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా నూతనంగా ప్రజానాట్య మండలి జిల్లా కమిటీని 20 మందితో ఏర్పాటు చేశారు. కార్యదర్శిగా బి.జగన్, అధ్యక్షులుగా రాము, ఉపాధ్యక్షులుగా విజయ్, ఎస్.మల్లేష్, సహాయ కార్యదర్శిలుగా పరశురాములు, రవి, కోశాధికారిగా లక్ష్మణ్, బలరాములమ్మ, ఎల్లమ్మ, పి.గోపాల్, కవిత నూతన కమిటీగా ఎన్నుకున్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా గ్రంథాలయంలో చదివి డీఎస్సీ 2024 ద్వారా ఉపాధ్యాయ పోస్టు సాధించిన వారిని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు.ఆదివారం గద్వాల జిల్లా కేంద్రంలోని గ్రంథాలయ కార్యాలయంలో డీఎస్సీ ప్రిపరేషన్ కోసం గ్రంథాలయంలో చదువుకొని ఉపాధ్యాయ పోస్టులు సాధించిన వారిని శాలువా , మెమెంటోలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ డీఎస్సీ సాధించిన వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రంథాలయంలో అవసరమైన కాంపిటీటివ్ బుక్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.ఉపాధ్యాయ పోస్టులు సాధించిన వారు గ్రంథాలయ చైర్మన్ నీలిశ్రీనివాసులును శాలువాతో సన్మానించారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి..
ఆర్థిక చేయూత



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పీఆర్‌టీయూ టీఎస్ క్రియాశీలక సభ్యుని కుటుంబానికి ఆర్థిక చేయూతగా రూ. లక్ష చెక్‌నుపీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు పచ్చర్ల తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. పీఆర్‌టీయూ టీఎస్ క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న ఉపాధ్యాయుడు వీరశేఖర్ ఎర్రవల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోదండపురం నందు స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తూ ఇటీవల అకాల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు రాష్ట్ర శాఖ అందించిన రూ.లక్ష చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పచ్చర్ల తిమ్మారెడ్డి మాట్లాడుతూ పీఆర్‌టీయూ టీఎస్ సంఘంలో సభ్యత్వం తీసుకోవడం ఒక వరం అని, ఉపాధ్యాయ సమస్యలు సాధించడంలోనే కాకుండా ఉపాధ్యాయుని బాధ్యత కూడా తీసుకొని వీరశేఖర్ మన మధ్య లేకున్నా, సంఘం వారి కుటుంబానికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి బిఎస్ వేణుగోపాల్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్. నరసింహారెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు కే . పరమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏ సోమశేఖర్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీ. వెంకటేశ్వర్లు, , ఎర్రవల్లి మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పుల్లయ్య, తరిటి నాయుడు, కేటీదొడ్డి మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, మల్లకల్ మండల ప్రధాన కార్యదర్శి గోవిందు, శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అంధుల పాఠశాలలో అన్నదానం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లాలోని నీటిపారుదల శాఖలో పనిచేస్తున్న లక్ష్మన్న, సువర్ణ దంపతుల కుమార్తె ప్రతిభ వర్ధంతి సందర్భంగా జిల్లాకేంద్రంలోని అంధుల పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ప్రతిభ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అంధుల పాఠశాల విద్యార్థుల చే కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు విందు ఏర్పాటు చేశారు. అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ రంగన్న, అబ్రహాంరాస్, టీచర్ కృష్ణ, కృష్ణారెడ్డి, విదయత్ జాకీర్, బాలరాజు, జాకీర్ , వరలక్ష్మి , వాణి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలకు తరలిన ..
సీపీఐ(ఎం) నాయకులు కార్యకర్తలు



నవ తెలంగాణ - ఊట్కూర్

మక్తల్‌లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలకు ప్రజలు యువకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఊట్కూర్ మండలం నుంచి సీపీఐ(ఎం) నాయకులు , కార్యకర్తలు, సీఐటీయూ నాయకులు ప్రత్యేక వాహనాల్లో జిల్లా మహాసభలకు బయలుదేరారు.

ధడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు

- ఏకంగా రూ.100కు చేరువలో ధరలు



నవతెలంగాణ - ధరూర్

అకాల వర్షాల కారణంగా మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. శీతాకాలం ప్రారంభమైన కూరగాయల ధరలు తగ్గడం లేదు. పేద, మధ్య తరగతి ప్రజలపై పెను భారం పడుతోంది. వారి స్తోమతలో కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో కారం, పచ్చిపులుసుతో సరిపెట్టుకునే పరిస్థితి నెలకొందని పేద, మధ్యతరగతి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు ఎప్పుడు తగ్గుతాయోనని ఎదురుచూస్తున్నారు. వర్షాల కారణంగా కూరగాయల దిగుబడి తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. కూరగాయాల ధరలు ఏకంగా రూ.100కు చేరువలో ఉన్నాయి. ఇప్పటికే టమోటా రూ.100 పలుకుతోంది. ఏపీ, తెలంగాణలో గత వారం ఉల్లి కేజీ రూ.60 ఉండగా.. ఇప్పుడు రూ.80కి చేరింది. టమోటా గతవారం కేజీ రూ.50 నుంచి60 మధ్యలో ఉండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.100 పలుకుతుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో రూ.80 నుంచి 90 మధ్య పలుకుతోంది. దసరా పండుగ నాటికి అన్ని కూరగాయాలు రూ.100 చేరువ కావొచ్చని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు నిత్యావసర సరుకుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో కొని, తినలేని స్థితిలో ఉన్నామని పేద, మధ్యతరగతి ప్రజలు పేర్కొంటున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకొని కూరగాయల ధరలను నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

5న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి

- ఉపాధ్యాయ సంఘం మక్తల్ మండల అధ్యక్ష , కార్యదర్శులు బీ. రవీందర్, రాకేష్



మక్తల్ : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన డీఏ, పీఆర్సీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ మక్తల్ మండల అధ్యక్ష , కార్యదర్శులు బీ. రవీందర్, రాకేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన చలో నారాయణపేట సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ నెల 5వ తేదీన ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ నారా యణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని , 317 బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని డి మాండ్ చేశారు. ధర్నాలో ఉపాధ్యాయ, ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు నాగార్జున, తపస్ మండల గౌరవ అధ్యక్షులు నర్సిరెడ్డి, సంఘ సభ్యులు నరసింహులు, రవీందర్ రెడ్డి , వెంకట్ రాములు, రాజు, రామాంజనేయులు , జగదీష్, రవీందర్, అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

దేశాన్ని సర్వనాశనం చేస్తున్న..
మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ - మక్తల్

దేశాన్ని సర్వనాశనం చేస్తున్న.. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సీపీఐ(ఎం) నారాయణపేట ద్వితీ య జిల్లా మహాసభలు ఆదివారం మక్తల్ నియోజక కేంద్ర ంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో ప్రధాన వీధుల గుండా ఎర్ర కవాతు చేస్తూ మహాసభ ప్రాంగణానికి చేరుకుంది. ఈమహాసభకు సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య వక్తలుగా సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే హాజరై ప్రసంగించారు. సీపీఐ(ఎం) పార్టీ గొప్ప ఆశయం కల్గిన పార్టీ అని, ప్రపంచంలో కమ్యూనిస్టుల శక్తి పెరుగు తున్నదని, కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యలకు నిజమైన పరిష్కారం చెబుతుందన్నారు. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు , సాగు భూముల కోసం పోరాటం చేసింది సీపీఎం పార్టీయేనని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మోడీ అధికారం లోకి రాక ముందు నిత్యావసర ధరలు తగ్గిస్తామని గద్దె నెక్కారని, తీర దొరల సేవలో మునిగితెలుతున్న వైనం మనం చూస్తున్నామన్నారు. మోడీ విధానంతో దేశం సర్వనాశనం అవుతోందన్నారు. దేశ సంపదను సంప న్నులకు అమ్మేస్తున్నారన్నారు. మతోన్మాద రాజకీయాలతో దేశంలో విద్వేషాన్ని పెంచుతున్నారన్నారు. ఒకే దేశం ఓకే ఎన్నిక అంటున్నారు.. మరి నూటికి 90 శాతం చాలీచాలని ఆదాయంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏడాధికి 2కోట్ల ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడబీకారన్నారు. రైతు, కూలీలకు నష్టం కలిగించే బీజేపీ విధానాలను వెనక్కి పంపాలని, కేంద్రంలో పార్టీలు జెండాలు వేరుగా ఉన్నప్పటికీ వారి విధానాలన్నీ సంప న్నులకు, బడా పారిశ్రామిక వేత్తలకు మేలు చేకూరు స్తున్నాయన్నారు. రైతు రుణమాఫీ రైతుందరికి వర్తింప చేయాలని, రైతు భరోసా ఇవ్వకపోవడంతో రైతులు పంటపెట్టుబడులకు అప్పులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందించాలన్నారు. 6 గ్యారంటీల అమలుకు సీపీఐ(ఎం) పార్టీ ఉద్యమిస్తుందన్నారు. ప్రభుత్వాన్ని నిలదీస్తాం..ప్రజల తరఫున నిలబడుతాం... ఎర్రజెండా నాయకత్వంలో లక్ష మందికి ఇండ్ల స్థలాల కోసం గుడిసెలు వేసి పోరాడుతున్నామరు. దొరలు, రజాకార్ల , నిజం నిరం కుశ పాలనపై రథం సాయుధ పోరాటం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిందని, ఎర్రజెండా బలహీనపడితే ప్రజ లపై భా రాలు పడతాయని, పాలకుల ఇష్ట రాజ్యంగా మారుతోందన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్ మట్లాడుతూ భారత్ మాలలో భూములు కొల్పుతున్న బాధితులకు న్యాయం చేయడంలేదని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులను రుణ విముక్తి చేయాలని, అందుకే కేరళ కమ్యునిస్టు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు అమలు చేయడం లేదు మరో వైపు బడా పారిశ్రామిక వేతలకు మాత్రము14 వేల లక్షల కోట్లు మోడీ గారు మాఫీ చేసారు.రైతాంగానికి కార్మికులకు యువకులకు ఇచ్చిన ఎ ఒక్క హామీ అమలు చేయలేదు.దేశ సంపదను కారు చౌకగా అమ్మేస్తున్నారన్నారు. అధానీ, అంబానీల ఆస్తులు పెంచుకునేందుకు తోడుపడుతున్నట్లు ఆరోపించారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక అంటూనే కులం, మతం, దేవుడి పేర్లతో ప్రజల మధ్య చీలికలు తెస్తున్నాడని, మోడీ బీజేపీ పాలనలో మైనార్టీలు, మహిళలు, మేధావులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీలో సగం మందికి మాత్రమే చేసిన మిగిలిన రైతులకు మాఫీ చేయ కుండా మోసం చేసే ప్రయత్నం మన మఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాని వేస్లీ, సీపీఐ(ఎం) రాష్ట్ర నేతలు భూపాల్, ఆర్ వెంకట్రాములు మట్లాడారు. కార్మిక, కూలీలకు నష్టం కల్గించే విధానాలు అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, క్షేత్ర సహాయకులు, పశుమిత్రులు, వీఓఏ భవన నిర్మాణ కార్మిక, హమాలీల సమస్యలపై పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ , పుంజనూరు ఆంజనేయులు, బండమీది బాల్ రామ్, అంజిలయ్య గౌడ్, గోవింద రాజు ,జోషి, బాలప్ప , శివకుమార్, బాల్ రామ్, దస్తప్ప, నరహరి, మహ్మద్ ఆలీ, మహేష్ కుమార్ గౌడ్ , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.









పోలీసులు వర్సెస్ పాత్రికేయుల.. ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో పోలీసులు వర్సెస్ పాత్రికేయుల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడా కారులను పరిచయం చేసుకుని మ్యాచ్ ప్రారం భించారు. పాత్రికేయులు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేశారు.పాత్రికేయులు16 ఓవర్లలో 97 రన్స్ చేశారు. ఆటలో చివరగా ఎస్పీ యోగేష్ గౌతమ్ బౌ లింగ్ చేయగా డీపీఆర్‌ఓ రషీద్ బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అడిషనల్ ఎస్పీ, డీఎస్పీలు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మ్యాచ్ మొత్తం హోరాహోరీగా కొనసాగగా చివరికి పోలీసు జట్టు 5 ఓవర్లలో 98 రన్స్ చేసి విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రెండు టీంలను అభినందించి ముందుగా రన్నర్స్ మీడియా టీమ్ కి బహుమతి అందించారు. పోలీస్ టీమ్‌కి విన్నర్స్ బహుమతి అందజేశారు. ఈ మ్యాచ్లో మొత్తం 41 రన్స్ చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన కృష్ణ ఎస్సై ఎస్.ఎం నవీద్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. అనంతరం రెండు టీం లను ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ పని ఒత్తిడిలో ఉండే పోలీసులకు, జర్నలిస్టులకు క్రీడలతో ఆటో విడుపు, ఆనందం, సంఘటిత భావం, సాధిం చాలనే పట్టుదల సమకూరుతుందని, క్రీడలు ఉత్సాహ నిస్తా యన్నారు. జిల్లా అభి వృద్ధికి పాత్రికేయులు, పోలీస్ శాఖ సమన్వ యంతో పని చేయాలన్నారు. ప్రజలు, పోలీసులకు మధ్య వారధిగా మీడియా వ్యవస్థ పనిచేయాలని అన్నారు. క్రికె ట్ మ్యాచ్ ఆడడానికి, వీక్షించడానికి వచ్చిన మీ డియా మిత్రులందరికీ ఎస్పీ ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండీ రియాజ్, డీఎస్పీ ఎన్. లింగయ్య, ఆర్‌ఐ నరసింహ, సీఐ రామ్‌లాల్, ఎస్సై లు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేయాలి

- బీఆర్‌ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమ అనుమతులను వెంటనే ఉపసంహరించుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం పరిశ్రమ నిర్మాణ స్థలాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ పచ్చని పొలాలలో చిచ్చు, ప్రజల జీవితాలను అంధకారంలోకి నెట్టే ఈ ఫ్యాక్టరీని తక్షణమే రద్దు చేయాలన్నారు. గాలి, నీరు, ఆహారం కలుషితంతో ప్రజలు రోగాల బారిన పడి వారి ఆయుప్రమాణాలు తగ్గి మరణించే ప్రమాదం ఉందన్నారు. ఇక్కడ పండే పచ్చని పైర్లు, నల్లరేగడి భూములు బీళ్లుగా మారి వ్యవసాయానికి పనికి రాకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ప్రజా సేకరణ, ఎలాంటి అనుమతులు లేకుండా పరిశ్రమ యాజ మాన్యం పరిశ్రమ నిర్మాణానికి పూనుకోవడం సరైంకాదని, కనీసం గ్రామ పంచాయతీ అనుమతి కూడా తీసుకోలేదని వాపోయారు. పరిశ్రమ నిర్మాణం కోసం సేకరించిన భూమికి ఆనుకుని గత ప్రభుత్వ హయాంలో దళితులకు ఇచ్చిన మూడెకరాల భూమి 156 ఎకరాలు ఉన్నదని, ఆ భూమిలో దళితులంతా సాగులో ఉండి పంటలు సాగు చేశారని ఆ భూమి మొత్తం కాలుష్యానికి గురవుతుందని అన్నారు. అలాగే 2009 సంవత్సరం వరదల సందర్భంగా చిన్నదన్వాడ గ్రామం ముంపునకు గురైన సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల కొరకు సేకరించిన భూమి కూడా పరిశ్రమకు సేకరించిన భూమికి ఆనుకుని ఉన్నదని, ఇలాంటి చోట ప్రభుత్వం ఎలా అనుమతులు ఇచ్చిందని ప్రశ్నించారు. ప్రజల ఇబ్బందులను గమనించకుండా, ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా పరిశ్రమ నిర్మాణానికి ప్రభు త్వం అనుమతులు ఇవ్వడం సరైనది కాదన్నారు పరి శ్రమ ఏర్పాటు అయితే ఇబ్బందులు ఎదురవుతాయని తమ పచ్చటి పంట పొలాలు నాశనం అవుతాయని, తుంగభద్ర నది నీళ్ల కాలుష్యం అవుతాయని , రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ, చిన్నధన్వాడ, నసనూరు, మాన్ దొడ్డి, తుమ్మిళ్ల, పచ్చర్ల, తనగల, ఐజ మండలంలోని నౌరోజీ క్యాంపు, చిన్న తాండ్ర పాడు, కేశవరం, వేణిసొంపురం గ్రామలు తుంగభద్ర నది పరివాహ గ్రామాల ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరు దగ్గర నిర్మించిన ఇథనాల్ ఫ్యాక్టరీల పరిస్థి తులు అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన ఈ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని అన్నారు. ప్రజల ఆందోళనను పరిగణలోకి తీసుకొని పరిశ్రమ యాజమాన్యం నిర్మించ తలపెట్టిన పరిశ్రమను వెంటనే ఉపసంహరి ంచుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీ అనుమతులను రద్దు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒకవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభు త్వం అనుమతులు ఇస్తూ మరోవైపు ఆ పార్టీ నాయ కులే వ్యతిరేకిస్తున్నామని అనడం హాస్యాస్ప దంగా ఉందని అన్నారు. నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే కేంద్ర ప్రభుత్వంతో ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ న్యాయ మైన ప్రజా ఉద్యమానికి సహ కారం నిరం తరం ఉంటుందని, ప్రజల పక్షాన పోరాడు తామ న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నసనూరు మాజీ సర్పంచ్ లక్ష్మన్న, చిన్న ధన్వడ మాజీ సర్పంచ్ నారాయణ, తిరుపతయ్య, రమేష్, రాజు పాల్గొన్నారు.

7న "మాదిగల ధర్మయుద్ధ"
మహాసభను జయప్రదం చేద్దాం : ఎమ్మార్పీఎస్



నవతెలంగాణ - గట్టు

ఈ నెల 7న మహబూబ్ నగర్‌లో నిర్వహించనున్న మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేద్దామని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి తూమ్ డేవిడ్, ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు బలిగెర ఏసన్న అన్నారు. ఆదివారం గట్టు మండలంలోని చాగదోనే, లింగాపురం బోయిలగూడెం ఇందువాసి గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులను కమిటీ సభ్యులకు పాలమూరులో నిర్వహించనున్న మాదిగల ధర్మ యుద్ధ మహాసభ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముప్పై ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితం సుప్రీంకోర్టులో ద్వారా ఏబీసీడీ వర్గీకరణ ఫలాలు అందిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏబీసీడీ వర్గీకరణ ఫలాలను త్వరలోనే ముందుగా అమలుపరస్తానని హామీ ఇచ్చి, నేటి ఉద్యోగ రంగాలలో ఏబీసీడీ వర్గీకరణ ఫలాలను అమలుపరచకుండా మాదిగ ఉప కులాలు, నిరుద్యోగులను మోసం చేస్తున్న సీఎంకు కనువిప్పు కలిగే విధంగా పాలమూరులో చేపట్టబోయే మాదిగల ధర్మయుద్ధ మహాసభలో మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చాగదోనె ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తిమ్మన్న మాదిగ,చాగదోని మాజీ సర్పంచ్ శంకరన్నదేవన్న తిమ్మప్ప, దావీదు, భాస్కర్, బొరుసు మునెప్ప, బజారి ప్రవీణ్, మత్తయ్య, యేసు, సంగటి తిమప్ప, అబ్రహం బుడ్డన్న, లింగాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు సందేపోగు కిషోర్,ప్రసాద్,సంగటి ప్రేమయ్య, మెసేక్, డేవిడ్, సూక్మాన్, వినోద్, దేవరాజు, చిన్న రాజు, ఇందువాసిలో మాజీ ఎంపీటీసీ తనయుడు భాస్కర్ కె.భీమ్మన్న,గజ్జి భాస్కర్, దానియేలు, ఆదాం, శంకరప్ప, మార్క్, దేవదానం కరెన్న, శేఖర్ , రాజీవ్ , నగేష్ , సుధాకర్ ఏసేపు, బోయలగూడెం భీమేష్ ,సల్మాన్, నరసన్న, సురేష్ ,దేవరాజు, నల్లంగి నర్సింహులు,బాబు,ప్రకాష్, మూకన్న, లోకయ్య రాజు , మాచర్లలో ఎం జీ. నరసింహులు , సాకే భాస్కర్ బుడకల తిమ్మప్ప బొగ్గుల చిన్నయ్య కాశిమ్ ఎ.నరసింహులు ఆదమ్ జయప్ప సుందరాజ్ బతలయ్య సామెల్ టి. సుధాకర్ అమ్రేస్గ్ బంక యేసు రాజు బాగువంత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ..
సింగిల్ విండో చైర్మన్



నవ తెలంగాణ - వెల్దండ

మండలంలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన కుమ్మగోని శివగౌడ్ ఇటీవలే మృతి చెందాడు. వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. పోచమ్మ గడ్డ తండాకు చెందిన వడ్త్యావత్ బాలు నాయక్ తనయుడు పవన్ కుమార్ నాయక్ గత రెండు రోజుల కిందట చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని సైతం పరామర్శించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ సాయికుమార్ తదితరులు ఉన్నారు.